ఒక వూరిలో ఒక మనిషి వుండేవాడు. అతను చాల మంచివాడు. పాపచింతన అంటే ఏమిటో ఎరుగని అతి సాధుమనిషి దేవుడంటే భయం భక్తి వున్నవాడు.

ఒక రోజు అతని దగ్గరికి ఒక భూతం వచ్చింది.

“చూడు! నీకు అమరత్వం సిద్ధించాలంటే నేను మూడు పనులు చెప్తాను. వాన్లో నీ కిష్టమైన పనిని చేస్తే నీకు చావు వుండదు.” అంది.



మనిషి ఎంత మంచివాడైనా ఆశకు మారుపేరు.

“ఏమిటా మూడు పనులు?” అడిగాడు.

ఒకటి మీ ఇంట్లో వున్న నౌకరునైనా చంపాలి. లేకపోతే రెండవది. నీ భార్యను నలుగురి ఎదుటా అవమానించాలి. పోనీ అదీ యిష్టం లేకపోతే మూడవది ఓ కప్పు వైను త్రాగాలి” అంది. అంటూనే అదృశ్యం అయిపోయింది.

మనిషి ఆలోచనలో పడ్డాడు.

మొట్టమొదటిది నౌకరును చంపడం. నౌకరు వీరాస్వామి చాల నమ్మకమైన వాడు. స్వామి భక్తి కలవాడు. అల్లాంటి వాణ్ణి తను యజమానిగా వుండి చంపడం కృతఘ్నత అవుతుంది. పాపం కూడ కాబట్టి అది చెయ్యలేడు.

రెండవది భార్యను అవమానించడం. అదీ నల్గురి ఎదుట. ఛ, తాళిగట్టి, అగ్ని సాక్షిగా పెళ్ళాడి, తన జీవిత భాగస్వామిగా చేసుకున్నాడు. అదీ గాక లక్ష్మి అంటే చాల ప్రేమ ఆ మనిషికి. తన ప్రాణం అయినా తీసుకుంటాడు గాని అల్లాంటి భార్యను పదిమంది ఎదుటా అవమానించడమే?....

చివరిది ఓ కప్పు వైను త్రాగడం.

సారా త్రాగడం తప్పే అయినా మొదటి రెండింటి కంటే మంచిదే. ఎవరికీ హాని చెయ్యనక్కరలేదు. “ఫర్వాలేదు ఒక కప్పేకదా!” అనుకున్నాడు.

సరాసరి బార్ కెళ్లి ఓ కప్పు వైనుకు ఆర్డరిచ్చాడు.

ఆ కప్పు వైను త్రాగుతూనే ఏమిటోగా అయినట్లనిపించింది.

“అల్లాగే వుంటుంది సార్! యింకో రెండు పెగ్గులు వేశారంటే అలవాటయి మామూలుగా అయిపోతుంది. మరేం కాదు” అన్నాడు అక్కడున్నతను.

తెమ్మన్నాడు మనిషి. తెచ్చాడు అతను.

తూలుతూ యింటికి వచ్చాడు మనిషి. అరమూతలు పడుతున్న కనుల్లో రంగు రంగుల ప్రపంచాన్ని చూస్తూ.

## రెండు ప్రశ్నలు !

1. ఒక్కొక్కరికీ ఇద్దరు కూతుళ్ళున్న ముగ్గురు తల్లులు హోటలు కెళ్ళారు. అక్కడ అయిదు సీట్లు కాళీగా కన్పించాయి. ఏ సీటు లోనూ ఇద్దరు కూర్చోవలసిన అవసరం లేకుండానే సర్దుకొని కాఫీ రాగి చక్కాబోయారు! ఎలా?!

2. మద్రాసులో ఉన్న ఓ డాక్టరుగారికి హైదరాబాదులో ఓ తమ్ము డున్నాడు. ఆయనో లాయరు. అయితే ఈ లాయరుగారికి మద్రాసులోని ఏ డక్టరూ అన్నయ్య అవడు! ఇదెలా సాధ్యం. జవాబు ఊహించలేని పాఠకులు 67 పేజీని సాయమడగండి.

తలుపు తెరిచిన లక్ష్మి భర్తను చూస్తూనే భయపడిపోయింది.

"ఏమిటండీ యిదీ?" అని.

భార్య అలా ప్రశ్నించడం మనిషికి నచ్చలేదు.

ఉగ్రుడయిపోయేడు.

"నా యిష్టం! నీవెవరు మధ్య అడగ టానికి?" అంటూ జుట్టు పుచ్చుకొని వీధి లోకి లాగి మరీ కొట్టాడు. ఇంటి చుట్టు ప్రక్కల వున్న నల్గురు పెద్దమనుషులు చుట్టూ చేరారు.

అంతలోనే నౌకరు వీరాస్వామి కూడ వచ్చాడు.

ఓ స్త్రీ—అందులో తన యజమాని భార్య—అలా నల్గురి ఎదుట అవమానించ బడుతుంటే చూడలేకపోయాడు.

హింసించేది ఎవరో కాదు. తన యజ మానే!

"బాబూ!" అంటూ అడ్డువెళ్లాడు.

వాళ్లిద్దర్నీ విడిపించడంలో వీరాయి చెయ్యి, లక్ష్మి కొంగుని తాకింది.

అంతే. మనిషి మరీ పిచ్చివాడై పోయాడు.

అమాంతం యింట్లోకెళ్లి ఓ కత్తితెచ్చి అక్కడే వీరాయిని పొడిచేశాడు.

పైనుండి యిదంతా చూస్తున్న భూతం తృప్తిగా నవ్వుకుంది.